


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 09-05-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు
## మావోయిస్టులు హతం
### మృతుల్లో ముగ్గురు మహిళలు



కోరాపుట్: ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దు కాల్పుల మోతతో దద్దరిల్లింది. ఆంధ్రా సరిహద్దులోని పదువా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు, భద్రతా సిబ్బంది మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ తరువాయి 2లో..

### సుప్రీంకోర్టుకు బేషరతుగా
## రాహుల్ క్షమాపణలు



దిల్లీ: చౌకీదార్ చోర్ అంటూ ప్రధానమంత్రిని ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టుకు తప్పుగా ఆపాదించినందుకు గానూ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సర్వోన్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. తాను ఈ వ్యాఖ్యలను ఉద్దేశపూర్వకంగా చేయలేదని పేర్కొంటూ బుధవారం మూడు పేజీల తరువాయి 2లో..

### సమాజ్‌వాది పార్టీతో పొత్తు
# విఛ్ఛిన్నం చేయలేరు

అజంగఢ్: ఎస్పీ, బీఎస్పీ కూటమిని ఎవరూ విడదీయలేరని బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లను అధికారం నుంచి దింపేంతవరకూ సమాజ్‌వాదీ పార్టీతో తమ పార్టీ పొత్తును ఎవరూ విచ్ఛిన్నం చేయలేరని ఆమె తెలిపారు. 'ఎవరు ఎంతగా ప్రయత్నించినా సరే... మా పొత్తును మాత్రం విచ్ఛిన్నం చేయలేరు. మేము మునుముందు కూడా కలిసే ముందుకెళ్తాం. కేవలం కేంద్రం నుంచి మోదీని తప్పించడానికే మేము పొత్తు పెట్టుకోలేదు. ఆయనను (మోదీ), ఆయన శిష్యుడు యోగిని తరువాయి 2లో..



## ఓటమిని ఈవీఎంలపై నెట్టే ప్రయత్నం

**పంతం కోసమే చంద్రబాబు కేబినెట్ సమావేశం..! .. లంచాల వల్లే అమరావతి నిర్మాణాల్లో నాణ్యత లోపం**

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు**



విజయవాడ: ఈవీఎంల్లో నిక్షిప్తమైన ఓట్లతో కనీసం 50 శాతం వీవీప్యాట్‌లతో సరిపోల్చాలన్న విపక్షాల అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించిన తరువాత కూడా చంద్రబాబు నాయుడు కేంద్ర ఎన్నికల సంఘం వద్దకు వెళ్లి వీవీ ప్యాట్లను లెక్కించాలని అడగడం ఆశ్చర్యంగా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈవీఎంలపై చంద్రబాబుకు అనుమానాలు ఎందుకని, ఎన్నికల కమిషన్‌ను అవమానించే విధంగా విచిత్రమైన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నందుకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని తరువాయి 2లో..

### ఆర్టీసీలో మోగిన
# సమ్మె సైరన్

- వేతన సవరణ అమలు కోరుతూ కార్మికుల డిమాండ్
- 22 తరువాత సమ్మెకు దిగుతాం
- ఎన్ఎంయూ నాయకుల హెచ్చరిక



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా రోడ్డు సంస్థలో సమ్మె సైరన్ మోగింది. ఎన్ఎంయూ కార్మికులు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. వేతన సవరణ వెంటనే చెల్లించాలంటూ తరువాయి 2లో..

## మితిమీరుతున్న ఎండలు



**వడదెబ్బకు 13మంది మృతి**

**కోస్తాలో కొనసాగనున్న వడగాడ్పులు**

విజయవాడ: ఎండల తీవ్రత కొనసాగుతోంది. వడగాడ్పులతో జనం అల్లాడి పోతున్నారు. ప్రకాశం, గుంటూరు, తరువాయి 2లో..

# పోలవరం ప్రాజెక్టుపై విషం చిమ్మొద్దు
### లోటస్ పాండ్ కేంద్రంగా కుట్రకు ప్రణాళికలు



అమరావతి: పోలవరం ప్రాజెక్టు పనులను అడ్డుకునేందుకు లోటస్‌పాండ్ కేంద్రంగా కేసీఆర్, జగన్ కుట్రలు పన్నుతున్నారని ఏపీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వేల మంది కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి పోలవరం పనులు చేస్తుంటే.. రాజమండ్రి కొట్టుకుపోతుందని కొందరు అసత్యాలు చెబుతూ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పదే పదే ఉత్తరాలు రాసే కేవీపీ, ఉండవల్లి... జగన్‌కి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆరోపించారు. జగన్‌పై ప్రేమ ఉంటే వైకాపాలో చేరాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కేసీఆర్ సుప్రీంకోర్టుని, ఆయన కుమార్తె కవిత జాతీయ హరిత ట్రైబ్యునల్‌ని ఆశ్రయించినప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు.

పట్టిసీమ దండగ అని మాట్లాడిన నేతలు.. ఆ నీటి ద్వారా కృష్ణా జిల్లాకు, రాయలసీమ జిల్లాలకు ఎంత లబ్ధి చేకూరిందో ఎందుకు తెలుసుకోలేకపోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరానికి రావాల్సిన నిధులను కేంద్రంలో వచ్చే కొత్త ప్రభుత్వం, కొత్త ప్రధాని నుంచి సాధించుకుంటామన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టును సందర్శించేందుకు ప్రధాని మోదీ, ఏపీ ప్రతిపక్ష నేత జగన్‌కు తీరికలేకుండా పోయిందని విమర్శించారు. ఐదు కోట్ల మంది తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టుపై విషం చిమ్మడం ఇప్పటికైనా ఆపాలని మంత్రి సూచించారు.






# సత్యదేవుని కళ్యాణానికి సర్వం సిద్ధం : ఈవో ఎం.వి.సురేష్ బాబు



అన్నవరం : తూ. గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం కోరిన కోర్కెలు తీర్చే కొండంత దేవుడు, ఆడిగిందే తడవుగా అన్ని వరాలను ఇచ్చే అన్నవరాధీశుడు సత్యదేముడు, ఆనంతలక్ష్మి అమ్మవార్ల కళ్యాణోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నా ము అని ఆలయ ఈవో ఎం వి సురేష్ బాబు విలేకరుల సమావేశంలో తెలిపారు.ప్రతీ ఏటా వైశాఖ శుద్ధ దశమి మొదలుకొని బహుళ పాడ్యమి వరకు 6 రోజుల పాటు జరిగే కళ్యాణోత్సవాలు ఈ నెల 14 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.14 వ తేదీన సత్యదేముడు, ఆనంతలక్ష్మీ అమ్మవార్లను పెండ్లి కుమారుడు,పెండ్లి కుమార్తె లను చేయడం,వారి గుణగణాలు లను కీర్తిస్తూ వారి తరపున వచ్చి పెళ్లి పెద్దలుగా వచ్చిన వారు ఛలోక్తులతో ఇరువైపువారు చేసుకొనే విమర్శలతో జరిగే ఎదుర్కోలు ఉత్సవం,15 వ తేదీన రాత్రి 9 గంటల నుండి జరిగే స్వామి వారి దివ్య కళ్యాణం మరియు అన్నవరం గ్రామం లో జరిగే గ్రామోత్సవాలు అనంతరం 19 వ తేదీన జరిగే శ్రీ పుష్పయోగం తో స్వామివారి దివ్యకల్యాణోత్సవాలు ఘనంగా ముగుస్తాయని.ఈ ఆరు రోజుల పాటు నిర్వహించే కళ్యాణోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరుగకుండా దేవస్థానం వారు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు మరియు ఆర్డీవోల సమక్షంలో భక్తులకు ఎటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే అంశంపై సమీక్ష నిర్వహించామని ఈవో ఎం.వి.సురేష్ బాబు తెలిపారు. భక్తుల రద్దీకి అనుకూలంగా పోలీస్ అధికారులు తగిన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు, కొండపైకి వచ్చే వివిధ వాహనాలకు పార్కింగ్,ట్రాఫిక్ కు ఎటువంటి అవాంతరాలు కలగకుండా, స్వామివారి కళ్యాణం రోజున ప్రత్యేకించి దేవస్థానం కొండ కింద నుండి కొండపైకి ఉచిత బస్సులను ఏర్పాటు చేశామని, కళ్యాణం సమయంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేకించి మొబైల్ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని, స్వామివారి కళ్యాణ మహోత్సవాలు జరిగే వారం రోజులు స్వామి వారికి జరగవలసిన ఏ విధమైన పూజలు మరియు హోమములు నిలిపివేయబడతాయని దేవస్థానం అధికారులు తెలిపారు.ఈ కళ్యాణోత్సవాలలో నిర్వహించే ధార్మిక కార్య క్రమాలు, పండిత సత్కారాలు,సాంఘిక కార్యమాలు, గ్రామోత్సవాలుకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో దేవస్థానం ఈవో ఎం.వి.సురేషబాబు, సిబ్బంది పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఇప్పటికే దేవస్థానంలో పలు ప్రదేశాలలో చలువ పందిళ్లు, చలివేంద్రాలు, పెయింటింగ్ వంటి ఏర్పాట్లు పూర్తికాగా స్వామి వారి కళ్యాణం నిర్వహించే వార్షిక కల్యాణ వేదిక ముస్తాబు కావలసి ఉంది అనీ అన్నారు.ఈ నెల15వ తారీఖు న జరగబోయే శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవానికి భక్తులు మరియు గ్రామస్తులు అందరూ వీక్షించి స్వామివారి కళ్యాణం తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసి.ఈరంకి. జగన్నాధరావు,పిఆర్వో తులా.రాముడు మరియు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సింహాద్రి ఎన్టీపీసీ సిజిఎంగా సుదర్శన్ బాబు



పరవాడ: సంస్థ పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో ఇప్పటివరకు ఇక్కడ గ్రూపు జనరల్ మేనజర్గా విధులు నిర్వర్తించిన ఎ.అర్ మైతినుండి నేషనల్ దర్మల్ పవర్ కార్పొరేషన్ నూతనచీఫ్ జనరల్ మేనజర్ గా(సిజిఎం) సుదర్శన్బాబు బాధ్యతలు స్వికరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎ.అర్.మైతి హైదరాబాద్కు బదిలీపె వెళ్ళారు. సుదర్శన్ బాబు జెఎన్ టియులోమెకానికల్ ఇంజినేరింగ్ చేసారు. ఈయనకువివిదవిద్యుత్ కేంద్రాల్లోపనిచేసిన సుదీరఅనుభవముకలదుఅనీ పిఅర్వో మల్లయ్య తెలిపారు. 1986వ సంవత్సరములో సింగ్రూలీఎన్టీపిసిలో ఎగ్జి క్యూటీవ్ ట్రైనీగా అడుగు పెట్టిన ఈయన రామ గుండము, మెజా, మోడా తదితర ప్రాంతాల్లో పనిచేశారు అని అన్నారు. సుదర్శన్ బాబు ఒఅండ్ అమ్ విభాగంలో అపార అనుభవము సంపాదించారు. 2007 మరియు 2018వ సంవత్సరములోసింగపూర్ లోజరిగిన లీడర్ షిప్ డవల్ అఫ్ మెంట్ సమ్మిట్ లో పాల్గొన్నారు. ఈసందర్భంగా సుదర్శన్ బాబు మాట్లడుతూ ఎన్టీపిసి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాను అని అన్నారు. సిజిఎమ్గా బాధ్యతలు స్వీకరించిన అయన్ను సంస్థ ఎజిఎమ్ శివప్రసాద్ మరియు పలువురు ఉన్నతాఅదికార్లు పుష్పగుచ్ఛముఇచ్చి స్వాగతము పలికారు.

# దొండపర్తి పరదేశమ్మ జాతర మహోత్సవాలు ప్రారంభం



విశాఖపట్నం : దొండ పర్తిలో కొలువుదీరిన పర దేశమ్మ జాతర మహోత్స వాలు ఈనెల 7వతేదీ నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అల్లూరి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతా యన్నారు. 14వతేదీ సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లకు పసుపు కుంకుమ సమర్పణ, 18వతేదీ శనివారం మధ్యాహ్నం 12 గంటలకు సత్తెమ్మ అమ్మవారికి కుంభం, 19వతేదీ ఆదివారం మద్యాహ్నం 12 గంటలకు మరిడమ్మ అమ్మవారికి కుంభం, సాయంత్రం 4 గంటలకు తాడి గ్రామంలోకి తీసుకురావడం, రాత్రి 12 గంటలకు ఊరేగింపు, 20వతేదీ సోమవారం రాత్రి 8 గంటలకు పుట్ట బంగారం గ్రామంలోకి తీసుకురావడం, 26వతేదీ ఆదివారం సాయం త్రం 6 గంటలకు ఉయ్యాల జంపాల, అనంతరం సిరి మాను, 27వతేదీ సోమవారం ఉదయం గ్రామంలో పూల ఘటం ఊరేగింపు, సాయం త్రం 4 గంటలకు అమ్మవారి సారె ఊరేగింపు, రాత్రి 9 గంట లకు తొలేళ్లు సంబరం, 28 మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి పరదేశమ్మ అమ్మవారి జాతర అనుపు మహోత్సవం, వచ్చే నెల 4వతేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు మారు వారం ఉత్సవ కార్యక్రమం జరుగు తాయన్నారు. ఈ కార్యక్రమంలో, అల్లూరి ఆనంద్రెడ్డి, డి.విజయ్ రెడ్డి, పక్కాల సింహాచలం, శ్రీనివాసరెడ్డి, రాకేష్ లోకేష్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎండలపై జాగ్రత్తలు పాటించాలి

## కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి



మజ్జిగను పంపిణీ చేస్తున్న కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి

రావికమతం : తీవ్రంగా కాస్తున్న ఎండలపై జాగ్రత్తలు పాటించాలని కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి అన్నారు. మంగళవారం కొత్తకోట పోలీస్స్టేషన్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రన్ని ఏర్పాటు చేశారు. సిఐ లక్ష్మణమూర్తి చలివేంద్రాన్ని ప్రారంభించి మొదటి రోజుగా మజ్జిగను పంపిణీ చేసి ప్రయాణికులకు అందజేశారు. ఈసందర్భంగా సిఐ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా ప్రస్తుతం ఎండలు కాస్తున్నాయన్నారు. అవసరమైతే తప్ప ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో తిరగ రాదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వస్తే ముఖంకు వస్త్రాలు చుట్టుకోవడం, తలకు టోపి పెట్టుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తకోట పోలీసులతో పాటు శ్రీశాంతి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత మహాగర్జనకు మద్దతుగా ఎన్ఎస్ఎఫ్జె




ములగాడ: హైదరాబాద్ పంజాగుట్ట వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొంతమంది దుండగులు కూల్చి చెత్త కుండీలో పారవేయడంతో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిరసన కార్యక్రమం మంద కృష్ణ మాదిగ చేపట్టడంతో ఈ నిరసనకు మద్దతుగా నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు నెల్లి గురుదేవ్ జీ పిలుపు మేరకు బుధవారం 46 వార్డు అజంత కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తూ పూలమాలలు వేసి నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలిపారు నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఎస్సీ యువజన అధ్యక్షులు అనపర్తి సైదా సుదర్శన్ ప్రెస్ కోఆర్డినేటర్ యు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ కాస్యం విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని కూల్చిన ప్రదేశంలోనే మరల సుమారు వంద అడుగుల విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు పెదిరెడ్ల నానాజీ గుడేలా బాబురావు సంఘం అధ్యక్షులు కొయ్య రామస్వామి కార్యదర్శి టి రాము కంబాలి గడ్డయ్య తదితరులు పాల్గొన్నారు

# యానాంలో రీపోలింగ్ జరిగేనా?

యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో పుదుచ్చేరి ఏకైక లోక్ సభ స్థానానికి ఏప్రిల్ 18న జరిగిన ఎన్నికల పోలింగ్ లో 30/ 31 పోలింగ్ బూత్ లో జరిగిన అవకతవకలు కారణంగా ఆ బూతులో రీపోలింగ్ నిర్వహించే అవకాశాలున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు స్థానిక యుకేవి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన 30 / 31 పోలింగ్ బూత్ లో ఓటింగ్కి ముందుగా అధికార్లు పోలింగ్ ఏజేంటులతో నిర్వహించే మాక్ పోలింగ్ సంబంధించిన 50 ఓట్లను రద్దు చేయకుండా ఈవీఎం లోని ఉంచి పోలింగ్ నిర్వహించడంతో ఇప్పటికే సంబంధిత పోలింగ్ బూత్ అధికారిని ఎన్నికల అధికారులు సస్పెండ్ చేయడం జరిగింది అయిత ఈవీఎం ప్యాడ్ లోని 50 స్లిప్ లను బయటకు తీసి అధికారులు ప్యాడ్ కు సీల్ వేయడం జరిగిందని దీనికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీ నాయకులతో అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు స్లిప్ అధికారులు ముందుగా బయటికి తీయడం వల్ల రీపోలింగ్ నిర్వహించే అవకాశం లేదని స్పష్టం చేసినప్పటికీ ఇటీవల మరలా రీపోలింగ్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు గా పలువురు చర్చనీయాంశంగా చెప్పుకుంటున్నారు ఈ మేరకు అధికారులను వివరణ కోరగా దీనికి సంబంధించి పూర్తి వివరాలను పుదుచ్చేరి ఉన్నతాధికారులు పంపించడం జరిగిందన్నారు వారి నిర్ణయం మేరకు ఏదైనా తెలియాల్సి ఉందన్నారు.

# బకాయిలు చెల్లించాలని ఆశావర్కర్లు ధర్నా



రోలుగుంట : ఆశ వర్కర్స్కు 2019 జనవరి నుండి గౌరవ వేతన బకాయిలు, పారితోషక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపి ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం రోలుగుంట పిహెచ్సి వద్ద ఆశ కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ రూ.8600 పారితోషకాల కాఫీని పరిగణలోనికి తీసుకొని సీలింగ్ లేకుండా పారితోషకాలు చెల్లించాలన్నారు. యూనిఫాం బకాయిలు చెల్లించాలన్నారు. ఆశ వర్కర్లకు జాబ్ చార్జు ఇవ్వాలని, అడ్డమైన పనులు చేయించరాదన్నారు. అధి కారుల వేధింపులు, తొలగింపులు అరికట్టాలన్నారు. అనంతరం రోలుగుంట, బుచ్చెంపేట పిహెచ్సి వైద్యాధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. ఇందిర, ఆశ కార్యకర్తలు నాగమణి, వరలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్

డిమాండ్ చేశారు. అదేవిధంగా సిబ్బంది కుదింపు, గ్రావిటీ తగ్గింపు వంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అద్దె ఆర్టీసీ బస్సులను ఉపసంహరించుకోవాలని నోటీసులో పేర్కొన్నారు. ఆర్టీసీకి చెల్లించాల్సిన రూ.670 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 22 తర్వాత సమ్మెకు దిగుతామని ఎన్ఎంయూ నాయకులు హెచ్చరించారు.

# మితిమీరుతున్న ఎండలు

నెల్లూరు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రకాశం జిల్లా కురిచేడులో అత్యధికంగా 46.47 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది. ఏడు జిల్లాల్లో 45 డిగ్రీల సెంటీగ్రేడ్ను ఉష్ణోగ్రతలు మించిపోయాయి.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సాయంత్రం 3.00 గంటలకు నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు

45 నుండి 47 డిగ్రీల సెంటీగ్రేడ్కు పైన ఉష్ణోగ్రత నమోదైన మండలాలు : 41

43 నుండి 45 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైన మండలాలు : 279

41 నుండి 43 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైన మండలాలు : 157

కడప, చిత్తూరు జిల్లాల్లో మంగళవారం ఒక్కరోజే వడ దెబ్బకు 13 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. చిత్తూరు జిల్లా వరదయ్యపాలెంలో అత్యధికంగా 46.44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ప్రకాశం జిల్లా చీమకుర్తిలో 46.33, నెల్లూరులోని జలకండిలో 45.64, నడికూడిలో 44.87, పోలవరంలో 44.78, జంగమహేశ్వరపురంలో 44.6, నెల్లూరులో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 14 మండలాల్లో 45 డిగ్రీలు, 52 మండలాల్లో 43 డిగ్రీలు దాటి ఎండలు కాశాయి. మరో మూడు రోజుల వరకు కోస్తాలో గాడ్పులు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# ఎన్కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు హతం

కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. సరిహద్దులో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా భద్రతాసిబ్బందిపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో ఎదురుకాల్పులు జరిపిన సిబ్బంది ఐదుగురిని హతమార్చారు. ఘటనాస్థలంలో కొన్ని తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం గాలింపు కొనసాగుతోంది. బుధవారం ఉదయం ఛత్తీస్గఢ్లోని దంతెవాడలోనూ ఎన్కౌంటర్ జరిగింది. అరాన్పూర్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు నక్సల్స్ హతమయ్యారు.

# సుప్రీంకోర్టుకు బేషరతుగా రాహుల్ క్షమాపణలు

అఫిడవిట్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు అత్యున్నత సంస్థ అని, దాని మీద తనకు అపార గౌరవం ఉందని అఫిడవిట్లో పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ విధానాల్లో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ జోక్యం చేసుకునే ఉద్దేశం తనకు లేదన్నారు. ఈ వ్యవహారంలో తనపై నమోదైన నేరపూరిత కోర్టు ధిక్కార కేసు విచారణను మూసేయాలని రాహుల్ ఈ సందర్భంగా కోర్టును అభ్యర్థించారు. చౌకీదార్ చోర్ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తీర్పునకు ఆపాదించినందుకు గానూ రాహుల్ గతంలో విచారం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

రఫేల్ యుద్ధవిమానాల ఒప్పందంపై గత ఏడాది ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలంటూ దాఖలైన పిటిషన్లను అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఏప్రిల్ 10న ఉత్తర్వులిచ్చింది. దీంతో చౌకీదార్ చోర్ అని ఈ తీర్పు స్పష్టం చేస్తుందంటూ రాహుల్ వ్యాఖ్యానించారు. అయితే కోర్టు తీర్పుపై రాహుల్ తప్పుగా వ్యాఖ్యానించారంటూ భాజపా నేత మీనాక్షి లేఖీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. రఫేల్ తీర్పులో తాము ఎక్కడా అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, వాటిని తప్పుగా తమకు ఆపాదించారని స్పష్టం చేసింది. దానిపై వివరణ ఇవ్వాలని రాహుల్ను ఆదేశించింది.

ఈ నేపథ్యంలో ఏప్రిల్ 22న రాహుల్ అఫిడవిట్ దాఖలు చేశారు. సదరు వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు అఫిడవిట్లో పేర్కొన్నారు. అయితే విచారం అనే మాటను బ్రాకెట్లో ఉంచారని మీనాక్షి తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టు దృష్టికి తెచ్చారు. రాహుల్పై నేరపూరిత కోర్టు ధిక్కార పిటిషన్ వేశారు. దానిపై కోర్టు రాహుల్కు ఏప్రిల్ 23న నోటీసులిచ్చింది. ఈ నోటీసులకు స్పందించిన రాహుల్.. మరోసారి సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. అయితే అందులోనూ పాత అంశాలనే చెప్పారు. తన వ్యాఖ్యలకు విచారం వ్యక్తం చేస్తున్నట్లు మరోసారి పేర్కొన్నారు. అయితే రాహుల్ తీరుపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయడంతో కోర్టుకు క్షమాపణలు చెబుతానని రాహుల్ తెలిపారు. దీంతో క్షమాపణలతో కూడిన అఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం రాహుల్కు మరో అవకాశం కల్పించింది. ఇందులో భాగంగానే బుధవారం రాహుల్.. తన వ్యాఖ్యలను మన్నించమని కోర్టును కోరారు.

# సమాజ్వాది పార్టీతో పొత్తు విచ్ఛిన్నం చేయలేరు

గద్దెదింపేంతవరకూ మేము విశ్రమించం' అని బుధవారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ర్యాలీలో మాయావతి అన్నారు. యోగిని తిరిగి గోరఖ్పూర్ మఠానికి పంపుతామని చెప్పారు.

అజంగఢ్ నుంచి పోటీ చేస్తున్న ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్కు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్న మాయావతి ... బీజేపీకి చెడు రోజులు మొదలయ్యాయని చెప్పారు. 'మీరు సాధించేదేమీ లేదు. మీరు ఎన్ని ర్యాలీలు తీశారనేది ప్రశ్న కాదు. ఐదు విడతల పోలింగ్ తర్వాత యూపీలో బీజేపీ ఎక్కడా లేదని తేలిపోయింది. ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రాంతీయ పార్టీలు మంచి ఫలితాలు సాధిస్తాయని నేను గట్టి నమ్మకంతో ఉన్నాను. నరేంద్ర మోదీ మళ్లీ అధికారంలోకి రారు. ముందున్నవన్నీ బీజేపీకి చెడు రోజులే' అని మాయావతి పేర్కొన్నారు. మోదీ ఓబీసీ కాదని మాయావతి పునరుద్ఘాటించారు. తాను వెనుకబడిన కులాలకు చెందిన వాడినని మోదీ చెబుతుంటారని, అయితే అది నిజం కాదని అన్నారు. 'ఓట్ల కోసమే ఆయన ఓబీసీ అయ్యారు. ప్రజలు ఆయన మాటల గారడిలో పడరు' అని మాయ ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 12న యూపీలో 14 పార్లమెంటరీ నియోజకవర్గాలకు జరిగే ఎన్నికల్లో అజాంగఢ్ లోక్సభ స్థానం కూడా ఉంది.

# ఓటమిని ఈవీఎంలపై నెట్టే ప్రయత్నం

ఆయన డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో కూడా టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పోటీచేసినప్పుడు ఇవే ఈవీఎంలు ఉన్నాయని, అప్పుడు లేని అనుమానం ఇప్పుడెందుకని ప్రశ్నించారు.

ఓటమికి ముందే చంద్రబాబు కారణాలు వెతుకుతున్నారని, ఓటమిని ఈవీఎంలపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని అంబటి అన్నారు. "ఎలక్షన్ కోడ్ ఉన్నప్పుడు కేబినెట్ సమావేశం పెట్టాలా వద్దా అనే విషయం చంద్రబాబుకు తెలీదా?. కేబినెట్ సమావేశం 10 నుంచి 14కు ఎందుకు మారింది?. సమావేశానికి సీఎస్ వస్తారా లేదా అనేది చంద్రబాబు ఆలోచన. పంతాల కోసం చంద్రబాబు కేబినెట్ సమావేశం పెడతారా?. వ్యవస్థను సవాల్ చేసే కార్యక్రమంలో చంద్రబాబు ఉన్నారు. ఈనెల 23 తరువాత సీఎంగా ఉండే అవకాశం లేదని చంద్రబాబుకు తెలుసు. లంచాల వల్లే అమరావతి తాత్కాలిక నిర్మాణాల్లో నాణ్యత లోపించింది. చిన్న వర్షానికి కూడా సచివాలయం చాంబర్లు మునిగిపోతున్నాయి. స్పీకర్గా ఉన్న కోడెల శివప్రసాద్ చాంబర్లో రాజకీయ విమర్శలు చేయడం తగదు. రాజకీయాల గురించి స్పికర్ మాట్లాడం కోడ్ ఉల్లంఘనే. దీనిపై ఈసీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి 'అని అన్నారు.

# రాహుల్తో చంద్రబాబు భేటీ



దిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం దిల్లీలోని రాహుల్ నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈవీఎంలు, వీవీప్యాట్ అంశాలతో పాటు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల తీరు, ఏపీలో ఎన్నికల అనంతర పరిణామాలు, వీవీ ప్యాట్ స్లిప్పుల లెక్కింపుపై సుప్రీంకోర్టు తీర్పు, ఈవీఎంల విషయంలో ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు, ఐదు దశల్లో ఎన్నికల ట్రెండ్ ఎలా ఉంది తదితర అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన పోలింగ్ సరళిపై ఇరువురు నేతలకు వచ్చిన నివేదికలపై పరస్పరం చర్చించుకున్నట్లు సమాచారం. ఎన్నికలు పూర్తయిన తర్వాత అనుసరించాల్సిన వ్యూహం, తదుపరి భేటీ, తాజా రాజకీయ పరిస్థితులపై దాదాపు 20 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. రాహుల్తో చంద్రబాబు భేటీ కావాలని ముందుగానే భావించినా... ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉండటంతో బుధవారం ఉదయం సమావేశమయ్యారు.

# విశాఖలో 11, 12 తేదీల్లో ఢిల్లీ తెలుగు అకాడమీ సంగీత కార్యక్రమాలు



డాబాగార్డెన్స్: ఢిల్లీ తెలుగు అకాడమీ తమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మే 11,12 తేదీల్లో సంగీత స్వరార్చన కార్యక్రమాన్ని సిరిపురం వుడా చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహిస్తున్నట్టు అకాడమీ కార్యదర్శి ఎన్ వి ఎల్ నాగరాజు, స్థానిక ప్రతినిధులు చైతన్య బ్రదర్స్ మరియు సన్ మూర్తి తెలిపారు. బుధవారం నగరంలో ఓ హొటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్నమాచార్య 611వ జయంతి సందర్భంగా 11 న అన్నమయ్య స్వరార్చన, 12న సంధ్యారాగపు సరిగమలు సినీ సంగీత విభావరి వుంటాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాలకు రాజకీయ ప్రముఖులు కిమిడి కళా వెంకట రావు, నిమ్మకాయల చినరాజప్ప, గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, బొత్స సత్యనారాయణ, వివి లక్ష్మి నారాయణ, ద్రోణంరాజు శ్రీనివాస్, అవంతి శ్రీనివాస్, వెలగపూడి, శ్రీ భరత్, జస్టిస్ డి వి సోమయాజులు, ఆదాయపన్ను ప్రిన్సిపాల్ కమిషనర్ బి జి రెడ్డి, జిల్లా కలెక్టర్ కె భాస్కర్, జాయింట్ కలెక్టర్ స ృజన, ఏ యూ వి సి ప్రొఫెసర్ జి నాగేశ్వర రావు, సెంచూరియన్ వి సి జి ఎస్ ఎన్ రాజు తదితరులు అతిథులు గా పాల్గొంటారని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా సి ఎం ఆర్ అధినేత మావూరి వెంకట రమణ, కోరోమండల్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ సి హెచ్ వి ఎస్ క ృష్ణ కిశోరె, డివిజినల్ అక్కౌంట్స్ ఆఫీసర్ నాగరాజు నౌడు, వెంకట సత్య దివాకర్ పక్కి, మేడపాటి రమేష్ రెడ్డిలకు డిటిఏ పురస్కారాలతో సత్కరించనున్నామని అన్నారు. 12న బ్రాండిక్ ఇండియా అధినేత పి సి దొరస్వామి, వరుణ్ మోటార్స్ అధినేత ప్రభు కిషోర్, నాట్యగురు పి విజయ భరణి శంకర్ , రామానుజ మేథమేటిక్స్ క్లబ్ వ్యవస్థాపకులు రంభ రజనీ కాంత్, ట్రస్ట్ హాస్పిటల్ కాకినాడ డైరెక్టర్ డాక్టర్ రామక ృష్ణ , కార్పొరేట్ మీడియా సంస్థ అధినేత సన్ మూర్తి, సుధాకర్ సీతంరాజు, లక్ష్మి గాయత్రీ వెల్ఫేర్ సొసైటీ అధినేత డాక్టర్ రాంకుమార్, టి వి 9 ముఖా ముఖి బ ృందం సభ్యులకు, మాతమ్మ సాంఘిక సంస్థ వ్యవస్థాపకులు నూనె వెంగయ్య లను సత్కరిస్తామని తెలిపారు.

# పియల్ఈసినను ప్రారంభించిన డాక్టర్ అర్జున

డాబా గార్డెన్స్: అప్పుడే పుట్టిన శిశువుల్లో తలెత్తే మూత్రనాళాల సమస్యలను సరిదిద్దేందుకు కేజీహెచ్ పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో అత్యాధునిక సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. పిడియాట్రిక్ ల్యాప్రోస్కోపీ అండ్ యురాలొజి సెంటర్ బుధవారం డాక్టర్ అర్జున ప్రారంభించారు. దీనికి అవసరమైన ఎండోస్కోపీ ,హెచ్డీ కెమెరా, మానిటర్లు తదితర నూతన వైద్య పరికరాలను ఆసుపత్రిలో సమకూర్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పరికరాన్ని కేజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్. అర్జున పని చేసే విధానాన్ని వివరించారు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్. పివి. రమణ డాక్టర్. ఎల్. దసరద రావు, డాక్టర్. కె. జానకి బాబు లతో కూడిన బ ృందం 61 సంక్లిష్ట కేసులకు ఇక్కడ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారన్నారు. కొంత మంది శిశువులు మూత్రనాళం సరిగ్గా లేకుండా జన్మిస్తారని, ఇలాంటి పరిస్థితుల్లో ఈ పరికరం ఉపయోగం ఎంతో ఉంటుందన్నారు. కార్యక్రమంలో కేజీహెచ్ వైద్యులు డాక్టర్. సత్యనారాయణ, డాక్టర్. మురళీ క ృష్ణ, డాక్టర్. శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

యలమంచిలి రూరల్: వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని, దీనిపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని యలమంచిలి సిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి అన్నారు. సిహెచ్సిలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పగటి పూట ఉష్ణోగ్రతలు రోజురోజుకు అధికమవుతున్నాయని, ఎండ తీవ్రత, వడగాలులు వీచుతున్నాయని, వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం వల్ల తీవ్రమైన తలనొప్పి, నీరసం, చర్మం, పొడిబారిపోవడం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ ఎండలో తిరగవద్దని ఆయన సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలన్నారు. కాటన్ దుస్తులు ధరించడం శ్రేయస్కరమని చెప్పారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వేడి ప్రదేశంలో ఉంచరాదని, చల్లని గాలి ఉన్న నీడ ప్రదేశానికి తీసుకువెళ్లి ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలన్నారు. తడి వస్త్రంతో చర్మాన్ని తుడవాలని, ఎక్కువ ద్రవ పదార్థాలను తాగించాన్నారు. తక్షణం సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం అందించాలని సూచించారు. యలమంచిలి సిహెచ్సిలో ఇప్పటికే ఉన్నతాధికారుల ఆదేశాలు ప్రకారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. దీర్ఘకాలిక రోగులు, వృద్ధులు, చిన్న పిల్లల పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారికి ఎండ తీవ్రత తట్టుకునేలా ఓఆర్ఎస్ ఇవ్వడం మంచిదన్నారు. అత్యవసర పనులు ఉంటే తప్పా ఎండలో తిరగకపోవడం శ్రేయస్కరమన్నారు.

# మంప ఎస్సైగా సన్నిబాబు

కొయ్యూరు: మంప ఎస్సైగా సన్నిబాబు నియమితులయ్యారు. జి.మాడుగుల నుంచి బదిలీపై మంప పోలీస్‌స్టేషన్‌కు వచ్చారని తెలిపారు. ఇప్పటి వరకూ ఇక్కడ పని చేసిన ఎస్సై శ్రీనివాసరావుకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఈ సందర్భంగా ఎస్సై సన్నిబాబు మాట్లాడుతూ అందరి సహకారంతో శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## సౌదీ ఆయిల్ ఉండగా భారత్‌కు దిగులేల!

న్యూదిల్లీ: ఇరాన్ నుంచి ఆయిల్‌ను దిగుమతి చేసుకోవద్దని భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఆ లోటును కొంతమేర తీర్చేందుకు సౌదీ అరేబియాకు చెందిన సౌదీ ఆరామ్‌కో ఆయిల్ సంస్థ ముందుకొచ్చింది. భారత్‌కు రోజుకు 2 లక్షల బ్యారెళ్లు అదనంగా సరఫరా చేస్తామని తెలిపింది. ఈ లెక్కన చూసుకుంటే సంవత్సరానికి 10 మిలియన్ టన్నుల ఆయిల్‌ను సరఫరా చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది. ఇది గత ఏడాది ఇరాన్ నుంచి భారత్ దిగుమతి చేసుకున్న 23.9 మెట్రిక్ టన్నుల్లో 41 శాతమే. అమెరికా ఆంక్షలు విధించినా కొన్ని ఒప్పందాల ప్రకారం ఇంకా కొంత ఆయిల్‌ను ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంటుంది. అయితే అధిక శాతం దిగుమతుల్ని రద్దు చేసుకుంది.

భారత్ గత ఏడాది మొత్తంగా 207.3 మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంది. భారత్ అవసరాల్లో 80 శాతం ఆయిల్‌కు ఈ దిగుమతులే ఆధారం. దీనిలో అధికంగా 46.61 మిలియన్ టన్నుల ఆయిల్‌ను ఇరాక్ నుంచి దిగుమతి చేసుకున్నాం. 40.33 మిలియన్ టన్నుల ఆయిల్‌ను సౌదీ మనకు ఎగుమతి చేసి రెండో స్థానంలో నిలిచింది. 23.9 మిలియన్ టన్నుల ఆయిల్ ఎగుమతులతో భారత్‌కు ఆయిల్ ఎగుమతి చేసే మూడో అతిపెద్ద దేశంగా ఇరాన్ నిలిచింది. అయితే ఇరాన్ నుంచి దిగుమతులు దాదాపు నిలిచిపోయినట్లే.

# సీనియర్ పాత్రికేయుడు సత్యనారాయణ మృతి

### సంతాపం వ్యక్తం చేసిన పలువురు జర్నలిస్టులు

విశాఖపట్నం: సీనియర్ పాత్రికేయుడు మేకల సత్యనారాయణ బుధవారం ఉదయం తన నివాసంలో తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా ఆయన పేగు కేన్సర్‌తో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్నారు. సత్యనారాయణ విశాఖ సమాచారం, విజయభాను పత్రికల్లో పనిచేశారు. సుదీర్ఘకాలం సింహాచలం ఈనాడు పాత్రికేయునిగా సేవలు అందిస్తూ వచ్చారు. కాకాని నగర్‌లో ఆయన స్వగృహంలో వుంచిన పార్థివ దేహాన్ని పలువురు ప్రముఖులు, జర్నలిస్టులు సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గోపాలపట్నం స్మశానవాటికలో సత్యనారాయణ పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. సత్యనారాయణ మృతి అత్యంత విచారకరమని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. సింహాచలం దేవస్థానంలో జరిగే అనేక ఉత్సవాలు, భక్తుల సమస్యల పరిష్కారానికి, దేవుడు భూములు పరిరక్షణకు పాత్రికేయునిగా సత్యనారాయణ అందించిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. సత్యనారాయణ కుటుంబానికి జర్నలిస్టులు అండగా ఉంటామన్నారు. అంత్యక్రియలకు మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్, ప్రముఖ న్యాయవాది రాంజీ, సన్నిహితులు డెంకాడ ఆనంద్, సోడదాసు సుధాకర్‌తో పాటు సింహాచలం, గోపాలపట్నం వేపగుంట, పెందుర్తి, ఎన్ఏడితో పాటు జిల్లా నలుమూలలకు చెందిన పాత్రికేయులు సత్యనారాయణ అంత్య క్రియల్లో పాల్గొన్నారు. ఏర్పాట్లను ఈనాడు విశాఖ యూనిట్ మేనేజర్ రామారావుతో పాటు సిబ్బంది పర్యవేక్షించారు.

# సిబిఎన్ ఆర్మీ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ




నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీలో శారదానగర్ బుజ్జి మీసేవ సెంటర్ వద్ద బుధవారం సిబిఎన్ ఆర్మీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల రాజేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడంలో సిబిఎన్ ఆర్మీ ఎప్పుడు ముందు ఉంటుందని చెప్పారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది ఇతర గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం ఈ ప్రాంతానికి తరలివెళుతుంటారు. అటువంటి వారి దాహార్తిని తీర్చడం కోసం ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. సిబిఎన్ ఆర్మీ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రతి సంవత్సరం చలి వేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, పాదచారులు, ప్రజలు అందరూ ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీబీన్ ఆర్మీ సభ్యులు రమణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రామచంద్రమ్మవారి పుట్టుక మహోత్సవం

యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణంలో ప్రసిద్ధి చెందిన రామచంద్రమ్మవారి పుట్టుక మహోత్సవాన్ని గురువారం నిర్వహించడానికి ఉత్సవ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. స్థానిక రామచంద్రమ్మ వారి కొండపై ఉన్న ఆలయాన్ని అందంగా తయారు చేశారు. ఏటా అమ్మవారి పుట్టక మహోత్సవాన్ని నిర్వహిస్తారు. మెరుపుల పండుగ అంగరంగ వైభవంగా చేస్తారు. భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేశారు. అదే రోజు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి విగ్రహాన్ని ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు.

# గ్రామాల్లో రక్షిత పథకాలకు ప్రతిపాదనలు

రావికమతం: మండలంలోని గిరిజన గ్రామాలైన బంగారుబందల, కడగెడ్డ గ్రామాల్లో రూ.26లక్షలు చొప్పున 20వేల లీటర్ల సామర్థ్యంతో రెండు రక్షిత పథకాల నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ కరుణ తెలిపారు. ఆమోదం లభించిన వెంటనే బోరు వేయించి రక్షిత పథకాల నిర్మాణం చేపడతామన్నారు.

మినీ రక్షిత పథకం నిర్మాణం ద్వారా తాడిపర్తిలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపామన్నారు. రొచ్చుపనుకు, తాడిపర్తిలో సీజనల్ చేతిబోర్లు ఎండిపోయినా అక్కడ రక్షిత పథకాలు ఉండటం చేత నీటికి ఇబ్బంది లేదని తెలిపారు. వేసవిలో తాగునీటి లభ్యత తక్కువగా ఉంటుందని, ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటిని వృధా చేయరాదన్నారు.

చీమలపాడు, కల్యాణపులోవ, ములకలాపల్లి, జెడ్.జోగుంపేట, తాడిపర్తిలో ఇప్పటికే రక్షిత పథకాలు ఉన్నాయని, రక్షిత పథకాలు లేనిచోట చేతి బోర్లు ఉన్నందున ప్రస్తుత వేసవిలో గిరిజన గ్రామాల్లో పెద్దగా తాగునీటి ఇబ్బంది లేదని ఏఈ కరుణ తెలిపారు.

# రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు

రోలుగుంట: మండలంలోని రైతులకు రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి పి.విజేత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వేసవిలో ఈ విత్తనాలు జల్లడం వల్ల భూసారం పెరగడమే కాకుండా భూమిలో తేమ సంరక్షించబడుతుందని చెప్పారు. విత్తనాలు చల్లిన 45 రోజుల తర్వాత నేలను కలియుదున్ని సింగిల్ సూపర్ పాస్పేట్ పిచికారీ చేస్తే పచ్చి రొట్ట తొందరగా కుళ్లి, నేలకు తగినంత సారాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ విధానాన్ని ఏటా పాటిస్తే రసాయనిక ఎరువుల వాడకం తగ్గి నేలసారవంతమవుతుందన్నారు. అలాగే ఖరీఫ్‌లో విత్తనాలు తీసుకున్న వెంటనే మొలక శాతం కట్టడంతో పాటు శుద్ధి చేయడం ద్వారా నారుమడిలో తెగుళ్ళు, పురుగులను నివారించవచ్చునని తెలిపారు.

# పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంవహించొద్దు

**కాలువలు, గెడ్డలలో చెత్త వేస్తే జరిమానా ■ ప్లాస్టిక్‌రహిత నగరంగా విశాఖ**

**యుజిడి కనెక్షన్లను మరమ్మతు చేయండి ■ జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం: వార్డు పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంవహించవద్దని జివియంసి కమిషనర్ హరినారాయణన్ హితవు పలికారు. క్షేత్ర పర్యటన సందర్భంగా బుధవారం మహారాణివీధి, సాయినగర్‌లలో పర్యటించి పలు సూచనలు చేశారు. గెడ్డలు, కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ గెడ్డలు, కాలువలలో చెత్త, కాగితాలు ప్రజలు వేయకుండా చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. కాలువలు, గెడ్డలలో చెత్త వేస్తే జరిమాన విధించాలని తెలిపారు.

ఇంటి పరిసరాలు, పరిశుభ్రతపై శ్రద్ధవహించాలని కోరారు. యుజిడి కనెక్షన్లు పొంగకుండా అవసరమైన చోట మరమ్మత్తులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత, పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని, ఆరోగ్య విశాఖకు దోహదపడాలని కోరారు.

పర్యటనలో ఇ.ఇ నరశింహారావు, ఏ.యం.ఓ.హెచ్ డా.రాజేష్, ఏసిపి రామలింగారెడ్డి, ఏ.ఇ గుప్త, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.వి.రమణ, శానిటరీ సూపర్‌వైజర్ కిశోర్‌లు పాల్గొన్నారు.

తొలుత అపార్ట్‌మెంట్లలో తడి-పొడి చెత్త వేరువేరుగా నిల్వ చేసినది లేనిది పరిశీలించారు. అదేవిధంగా ఇంటింటి నుండి తడి-పొడి చెత్త సేకరిస్తున్నది లేనిది శానిటరీ కార్మికులను అడిగి తెలుసుకొన్నారు.

# నర్సీపట్నం బిజెపి అభ్యర్థి శ్రీనివాసరావుపై కేసు నమోదు

నర్సీపట్నం: బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శివనారాయణ రాజుపై దాడి చేసిన కేసులో నర్సీపట్నం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గాదె శ్రీనివాసరావు, అతని అనుచరుడి ఎర్రినాయుడుపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై దాడి చేశారంటూ శివనారాయణరాజు శ్రీనివాసరావు, అతని అనుచరుడు ఎర్రినాయుడుపై ఇటీవల నర్సీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే కోర్టు అనుమతి వచ్చిన తర్వాత కేసు నమోదు చేస్తామని సిఐ లక్ష్మణరావు తెలిపారు. కోర్టు అనుమతి రావడంతో బిజెపి అభ్యర్ధి శ్రీనివాసరావు, అతని అనుచరుడి ఎర్రినాయుడుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 323, 506 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# తాగునీటి సమస్య లేకుండా వేసవిలో చర్యలు చేపట్టాలి

### ఎంపిడిఓ యం.రోజారాణి

నాతవరం: గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ యం.రోజారాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేయడం మనందరి బాధ్యత అన్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో జనసంచారం ఉన్న ప్రధాన కూడలి జంక్షన్‌లో యుద్ధ ప్రాతిపదికన చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. దాతలు ఎవ్వరైనా ముందుకు వస్తే వారి చేత మజ్జిగ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ 2020కి సన్నద్ధం కావాలి

### జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: స్వచ్ఛభారత్ మిషన్‌ననుసరించి స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 కి ప్రతి ఒక్క ఉద్యోగి సన్నద్ధం కావాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో స్వచ్ఛ సర్వేక్షణ్ సన్నద్ధతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 2019 లో వచ్చిన లోపాలను సవరించుకోని ముం దుకు సాగాలని పిలుపునిచ్చారు. 2020 సంవత్సరానికి స్వచ్ఛ సర్వేక్షణ్ లీగ్ (మూడు నెలలకు ఒకసారి) ఏప్రిల్ నుండి జూన్, జూలై నుండి సెప్టెంబరు వరకు మదింపు వేసి ర్యాంక్ ఖరారు చేస్తారని వెల్లడించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ విధానంలో వచ్చిన మార్పులకనుగుణంగా విధులు నిర్వహించాలని కోరారు. తడి-పొడి చెత్త ప్రొసెసింగ్ ర్యాగ్ పికర్స్ గుర్తించడం, సిటీ కంపోస్ట్ తయారీకి వార్డుల వారీగా నిర్వహణ, హొం కంపోస్టింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ప్రజా / కమ్యూనిటీ టాయిలెట్స్‌ను సక్రమంగా సమర్ధతతో నిర్వహించడం లక్ష్యం కావాలని పేర్కొన్నారు. ఓడిఎఫ్ (యస్.యస్) సస్టయినబుల్ శానిటేషన్ పై శ్రద్దవహించాలని కోరారు. విశాఖనగరాన్ని స్వచ్ఛ నగరంగా, ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములను చేయాలని హితవు పలికారు.

సమావేశంలో అదనపు కమిషనర్లు జి.వి.వి.యస్ మూర్తి, టి.సకలారెడ్డి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, యుసిడి పిడి డి.శ్రీనివాసన్, సిసిపి విద్యుల్లత, డిసిఆర్ సోమన్నారాయణ, యస్.ఇలు ప్రసాదరాజు, పల్లంరాజు, శ్యాంసన్‌రాజు, ఏడిహెచ్ దామోదర్, డి.ఇ.ఓ లక్ష్మినరస, జోనల్ కమిషనర్లు దుర్గాప్రసాద్, గోవిందరావు, రాము ఇఇలు, సిపిలు, ఏ.యం.ఓహెచ్‌లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు హాజరైనారు.

# గీతం వర్సిటీకి డిబిటి భారీ పరిశోధనా ప్రాజెక్టు



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీ, బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగాల ఆధ్వర్యంలో కేన్సర్‌పై పరిశోధనలకు గాను భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం (డిబిటి) భారీ పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసింది. మూడేళ్ళ కాలవ్యవధిగల ఈ పరిశోధనా ప్రాజెక్టుకు డాక్టర్ పి.శాంతిలత ప్రిన్సిపల్ ఇన్‌వెస్టి గేటర్‌గా వ్యవహరిచ నున్నారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో యుజిసి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్.రామకృష్ణ, ప్రాజెక్టు మంజూరు పత్రాలను డాక్టర్ శాంతిలతకు అందజేశారు. సమాజహితానికి ఉపయోగపడే ప్రాజెక్టును నిర్వహిస్తున్నందుకు అభినందించారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.శరత్‌చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి**/18-19/285

1. ఎన్‌డి(వి) వద్ద ఎవమ్‌సివి కొరకు అన్ని ప్రామాణిక ఉపకరణములతో 4 డబ్ల్యూడి పూర్తి హెవీ డ్యూటీ బ్యాక్ హెచ్ఓఇ లోడర్ 01 నెం. సరఫరా, టెస్టింగు మరియు కమీషనింగు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,20,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **11 మే 19** (1830 గం.లు) లోపు చేరేలా రిజిస్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**డిజిఎమ్ (ఆర్‌పి)**
davp 10702/11/0030/1920




### కొల్లు రమణ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో...

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు



కాట్రేనికొన : కొల్లు రమణ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఎనిమిదొవ తరగతి, పదవ తరగతి, ఐటీఐ ఆపై చదివిన ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగుల నుండి ఉచిత ఉపాధి శిక్షణకు ఈనెల 13వ తేదీన కాట్రేనికోన పరమేశ్వరి థియేటర్ ప్రక్క గ్రౌండ్ లో ధరఖాస్తులు తీసుకుని ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని పి. విజయకుమార్ తెలిపారు. ఆశక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ తమ ఐదు పాస్ పోర్టు ఫోటోలు తీసుకుని ఈ ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చునని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారు చేయటకు సంబంధించిన యంత్రములు ఆపరేట్ చేయుటకు, మిషన్ ఆపరేటర్ అసిస్టెంట్ మరియు టూల్ రూమ్ కు సంబంధించిన మిషన్ అపరేటర్ కోర్సులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణలో అభ్యర్థులు కు యూనిఫాం ఇచ్చి ఆరు నెలలు శిక్షణ ఉంటుందని వసతి, భోజన సదుపాయం కల్పించి శిక్షణ అనంతరం పేరు ఎన్నిక జరుగుతోందని విజయకుమార్ తెలిపారు.

## ఎక్సైజ్ దాడుల్లో ముగ్గురు అరెస్టు

పెద్దాపురం : స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు జరిపి సారా విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు పెద్దాపురం ఎక్సైజ్ సిఐ పి.నాగభూషణం తెలిపారు. విలేకర్లతో మాట్లాడుతూ జి.తిమ్మాపురానికి చెందిన బత్తిన శివయ్య, కొండ పల్లికి చెందిన మిరియాల జ్యోతి, రంగంపేటకు చెందిన అనుచూరి మంగాయమ్మలను అదుపులోకి తీసుకొని, వారి నుంచి 15లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ కృష్ణ ప్రసాద్, నవీన్, భాస్కరరావు, మూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్సీ మాధవ్

నాతవరం : నర్సీపట్నం డా.సూర్యనారాయణ ఆసుపత్రిలో హెర్నియా ఆపరేషన్ చేయించికొన్న నాతవరం మండలంలోని వెన్నలపాలెం బిజెపి సాధారణ కార్యకర్త మాకిరెడ్డి అప్పలనాయుడును బిజెపి ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసిమోర్చా జిల్లా అధ్యక్షులు బంగారు ఎర్రినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు దగ్గుమిల్లి ఫణీంద్ర జిల్లా కార్యవర్గసభ్యులు గొంప సత్యనారాయణ పాల్గొన్నారు.

### యుకెవి నగర్ ఏర్పాటై

## నేటికీ 20 వసంతాలు

### వేడుక చేస్తామన్న మంత్రి మల్లాడి

యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అన్ని కులాల వారు ఒకే చోట కలిసి మెలిసి జీవించాలని ఉద్దేశంతో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు 20 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన యు కె వి నగర్ గ్రామానికి ఇరవై వసంతాల వేడుక త్వరలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు స్థానిక భీమ్ నగర్ పక్కన ఇరవై నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వంచే విక్రయించి ఉండటానికి ఇల్లులెని నిరుపేదలకు 360 మందికి ఒకేసారి 1999 మే తొమ్మిదో తేదీన పట్టాలు అందించడం జరిగిందన్నారు. గృహ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచిత రుణాలు అందించి ప్రతి ఒక్కరు పక్క ఇంట్లో నివసించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అప్పటివరకు ఏటుగట్టు పక్కన నది ఒడ్డున పొలాల్లో గుడిసెలు వేసుకుని నివసించేవారని వరదలు వచ్చే సమయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని అన్నారు నిరుపేద అర్హులందరికీ ఒకే చోట గృహాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ భూమిని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి కొనుగోలు చేయించి కులమతాలకు అతీతంగా శ్రీ యూ కె వి నగరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి మల్లాడిని గ్రామస్తులు పండగ చేయాలని కోరడంతో తప్పనిసరిగా అందరిని సంతోషంగా ఐకమత్యంగా ఉంచటానికి కలిసి మెలిసి కులమతాలకు జీవించడానికి ఈకార్యక్రమం దోహద పడుతుందని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి గ్రామ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగాజూన్ నెలలో ఈ కార్యక్రమానికి నిర్వహించడానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు.

### గౌరవ వేతనం, పారితోషకాలు బకాయిలు వెంటనే చెల్లించాలి

గొలుగొండ : గౌరవ వేతనం, పారితోషికాల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గొలుగొండ, కేడిపేట పిహెచ్సిల ఎదుట ఆశ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రూ.8,600 పారితోషికాలు సర్క్యులర్‌ను పరిగణలోనికి తీసుకొని సీలింగ్ లేకుండా పారితోషికాలు పని చేసిన మేరకు చెల్లించాలన్నారు. ఆశ వర్కర్లకు జాబ్ కార్డులు ఇవ్వాలన్నారు.

**CHANGE OF NAME**

I, YELLA RATNA SEKHAR, H.No.18-33/1, Annapurna Gardens, Opp.Govt. Hospital, Ward No.71, GVMC, Pendurthi, Visakhapatnam-531 173, do hereby declared that changed my old name YELLA RATNA SEKHARA RAO to new name YELLA RATNA SEKHAR. I request all to consider my name YELLA RATNA SEKHAR.

### చిల్లపేట దుర్గాలమ్మ గుడి వద్ద

# వాక్ ట్రాక్ కోసం వినతిపత్రం



భీమునిపట్నం : భీమిలి పరిధి చిల్లపేట లో ఉన్న దుర్గాలమ్మ గుడికి ఆనుకొని వాక్ ట్రాక్ వేసి యున్నారు. తూర్పు పడమర లకు 60 అడుగులు, ఉత్తర దక్షిణంనకు 70 అడుగులు మినహాయించి పరిశీలన చేసి వాక్ ట్రాక్ వేయాలని చిల్లపేట దగ్గరలో వున్న 14 గ్రామాల ప్రజలు తరపున భీమిలి జోనల్ కమిషనర్ సి.హెచ్ గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. చిల్లపేట చెరువును ఆనుకొని సుమారు 100 ఏళ్ళ నుంచి దుర్గాలమ్మ గుడి ఉండ డంతో 14 గ్రామాల ప్రజలు ఆదేవ తను పూజిస్తున్నారని, కాగా గత ఏడాది ఆలయ పునర్నిర్మాణం చేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించారని. చిల్లపేట పెద్ద చెరువు విస్తీర్ణం సర్వే నంబర్ 24 లో య 36.40 సెంట్లు కాగా ఈ చెరువుకు ఆయకట్టు ఎ.124.59 సెంట్లు భూమిలో రైతులు వ్యవసాయం సాగిస్తున్నారని. కావున 14 గ్రామాల, ప్రజలు, రైతులు, భక్తులను దృష్టిలో పెట్టుకొని దుర్గాలమ్మ కోవెలకు స్థలంకు వదలి వాక్ ట్రాక్ వేయాలనీ వినతి పత్రం అందజేశారు.

### ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు

# భీమిలి కబడ్డి జట్టు



భీమునిపట్నం : ఈనెల 8 నుంచి 11 వరకు కృష్ణా జిల్లా ఇబ్రహీం పట్నం లో రాష్ట్ర స్థాయి ఆహ్వాన కబడ్డి పోటీ లకు భీమిలి పురషుల కబడ్డి జట్టుకు అనుమతి లబించింది సిబీఆర్ స్పోర్ట్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు విశాఖ జిల్లా కబడ్డి సంఘం అనుమతితో భీమిలి జట్టు పాల్గొంటుంది. దీనికి పద కొండుమంది సభ్యులను ఎంపిక చేశారు. ఈ టీంకికోచ్‌గా సరగడ శివా రెడ్డిని ఎంపిక చేశారు. దీనిలో కమిటీ సభ్యులు ఎస్ కరుణాకర రెడ్డి, చిల్ల బాస్కర రెడ్డి ,చిల్ల శ్రీనివాసరెడ్డి, జే ప్రసాద్ రెడ్డి, వాసుపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులోని వధువుకు మంగళసూత్రం అందజేత

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ లోని ఒకటో వార్డులో వివాహం చేసుకుంటున్న అనకాపల్లి అప్పారావు, పార్వతిల ఏకైక కుమార్తె వధువు దేవి(శ్రావణి)కి ఒకటో వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి విజయకుమారి, మాకిరెడ్డి అప్పారావు దంపతులు పట్టు బట్టలు, మంగళసూత్రంను బుధవారం అందజేశారు.



మంగళసూత్రం అందజేస్తున్న కౌన్సిలర్ దంపతులు

ఈ సందర్భంగా వార్డులోని ముత్తెదువులతో కలిసి శివాలయం వద్ద నుంచి భారీ ఊరేగింపుగా మేళ తాళాలతో వధువు ఇంటికి వెళ్లి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మాకిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ వార్డులోని ఆడపిల్లలకు వివాహం జరిగినప్పుడు మంగళసూత్రం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో వార్డు ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూండ్రంలో మంచినీటి సమస్య పరిష్కరించాలి



అనకాపల్లి : మండలంలోని కూండ్రం గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, సిపిఎం నాయకులు బుగిడి నూకఅప్పారావు డిమాండ్ చేసారు. గ్రామంలో తారకరామ కోలనీలో గత నాలుగు రోజులుగా మంచినీరు సరఫరా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు దీనికి నిరసనగా మహిళలు బిందులతో నిరసనలు చేపట్టారు. పంచా యితీ అధికారులు తెలిసిన పట్టించుకోకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేసారు. త్రాగునీరు సమస్యకు టోల్‌ఫ్రీ నెంబరు ఇచ్చిన పరిష్కరిం చడంలో అధికారులు చొరవ తీసుకోవడం లేదన్నారు. తక్షణమే పంచాయితీ అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న మంచి నీటి సమస్య పరిష్కరించాలని లేదంటే మండల తహశీల్దార్ కార్యలయం వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేనాపతి లక్ష్మి, పి. సరోజిని, వి. దేవి, నూకరత్నం, చినతల్లి గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేయడంలోనే నిజమైన ఆనందం



ములగాడ: సేవ చేయడంలోనే నిజమైన ఆనందం శాంతి ఉన్నాయని ఇండియన్ మారిటైం యూనివర్సిటీ సింధియా క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య ఇంజేటి నిరంజన్ కుమార్ అన్నారు సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాలుగు సెమిస్టర్ లో 240 గంటలు సామాజిక సేవా కార్యక్రమాలు పూర్తి చేసిన విద్యార్థులకు అభినందన సభను ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ అధర్మ లను మాటల్లో చెప్పడం కంటే చేతుల్లో చూపిస్తే ప్రపంచం హర్షిస్తుంది అన్నారు ఇదేవిధంగా క్యాంపు ఎకనామిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.వి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ రక్తదానంతో చైతన్య సదస్సు నిర్వహణలోనూ సేవా సంఘాల సేవా కార్యక్రమం నిర్వహించడంలో ఇండియన్ మ్యారేజ్ టైం యూనివర్సిటీ విద్యార్థులు అగ్రభాగంలో ఉన్నారని ప్రసంగించారు ఈ సందర్భంగా జాతీయ సేవా కార్యక్రమం ఇంచార్జ్ ఇ పి ఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి సేవా కార్యక్రమం ఏర్పాటు చేసి ఎంతో మంది పేద ప్రజలకు సేవలు అందించామని ఇదేవిధంగా సేవా కార్యక్రమాలను ముందు తరాల విద్యార్థులకు కొనసాగించాలని ఆమె అన్నారు ఈ సదస్సు మంచి ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో క్యాంపు పూర్వ డైరెక్టర్ రమేష్ నేవల్ కోఆర్డినేటర్ అవినాష్ సీనియర్ ఉపాధ్యాయులు విద్యాసాగర్ అధిక శాతం విద్యార్థులు పాల్గొన్నారు.

### ఈ నెల 29న

## *పంచముఖ ఆంజనేయ స్వామికి పూజలు*

భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ రామాలయం వద్ద వున్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ మొదటి వార్షికోత్సవం వేడుకలు ఈనెల 29 న బారీ ఎత్తున నిర్వహించ నున్నట్టు ఆలయ అర్చకులు ఆకెళ్ళ నరసింహమూర్తి తెలియజేసారు. ఆరోజు ఉదయం నుండి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, శ్రీరామగాయత్రి హెూమం, అన్నదానం, జరుగునని తెలుపారు వివరాల కోసం 9440156149 కు సంప్రదిం చాలని ఆయన కోరారు.

## పానీయాలకు పెరిగిన గిరాకీ

పెద్దాపురం: మండుతున్న ఎండల తాపాన్ని తట్టుకోవడానికి, చల్లని పానీయాలను తాగి ఉపశమనం పొందడం తప్పనిసరి కావడంతో కొబ్బరి బొండాలు, పుచ్చకాయలు, బొబ్బాసిపళ్ళు, మజ్జిగ, చల్లని మంచినీళ్ళు ప్రతివారు వాడడంతో వేసవిలో పానీయాలకు గిరాకీ పెరిగింది. గతంలో రహదారిలో గల పచ్చని, విశాలమైన వృక్షాల కింద ఈ పానీయాల అమ్మకాలు విచ్చలవిడిగా అందుబాటులో వుండేవి. అయితే రోడ్లు విస్తరణలో భాగంగా పురాతన వృక్షాలు తొలగించడంతో రోడ్లపైనే పానీయాల అమ్మకాలు జరుగుచున్నాయి. ఎండవేడిమిని తట్టుకోలేక, దానిని తట్టుకోవడానికి చల్లని పానీయాలను తాగుతున్న ప్రజలకు నీడలేకపోవడంతో ఎండ వేడిలోనే చల్లని పానీయాలు తాగడం తప్పడం లేదు. ఈ నేపథ్యంలో పట్టణంలో పానీయాలకు విపరీతంగా గిరాకీ పెరగడంతో పలు ప్రదేశాలలో, పానీయాల సరఫరాకు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో వ్యాపారస్తులు లబ్ధి పొందుతున్నారు. వడగాలులకు, ఎండవేడి బారిన పడ్డ ప్రజలకు సకాలంలో అందుబాటులో అందుబాటులో పానీయాలు దొరకడమే సంతోషంగా భావిస్తూ సేదతీరుతున్నారు.

## రత్నగిరిపై గుర్తు తెలియని వ్యక్తి మృతి



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై బుధవారం మధ్యాహ్నము రెండు గంటల సమయంలో సుమారు 50 సంవత్సరములు పైబడిన ఒక గుర్తు తెలియని వ్యక్తి శ్రీ వనదుర్గమ్మ ఆలయం సమీపంలో మ ృతి చెందాడు.విషయం తెలుసుకొన్న అన్నవరం ఎస్సై మురళీమోహన్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మ ృతుడు ఎండలు తీవ్రంగా ఉన్న ద ృష్యా వడ దెబ్బకు మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు.

## శామ్‌సాంగ్ గెలాక్సీ ఎస్10కు అనూహ్య స్పందన

విశాఖపట్నం : తమ ఫ్లాగ్‌హోషిప్ స్మార్ట్‌హోఫోన్ల శ్రేణిలో ఇటీవలే తాను విడుదల చేసిన గెలాక్సీ ఎస్10 శ్రేణికి అద్భుతమైన ప్రతిస్పందన లభించింది. దీంతో ప్రీమియం సెగ్మెంట్ (రూ. 30,000 కన్నా ఎక్కువ) భారతదేశపు నెంబర్ 1 స్మార్ట్‌హోఫోన్ కంపెనీ అయిన శామ్‌హోసంగ్, గెలాక్సీ ఎస్‌హో10 శ్రేణి భారీ విక్రయాలతో, తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. షిప్‌హోమెంట్లను కాక రీటెయిల్ విక్రయాలను గణనలోకి తీసుకునే జిఎఫ్‌హోకె చి లభించిన డాటాను అనుసరించి, శామ్‌హోసంగ్, మార్చ్ నెలలో రూ. 30,000 ధర కన్నా ఎక్కువ వర్గంలో 76.5 శాతం మార్కెట్ పరిమాణాన్ని మరియు 77 శాతం మార్కెట్ విలువ వాటాను కలిగి ఉన్నాయి. మార్చ్ నెలలో ప్రీమియం వర్గంలో అమ్ముడుపోయిన ప్రతి నాలుగు స్మార్ట్‌హోఫోన్లలో మూడు, గెలాక్సీ ఎస్‌హో10 స్మార్ట్‌హోఫోన్‌హోలే ఉన్నాయి.

గెలాక్సీ 10కు 2019 జనవరి నుండి మార్చ్ త్రైమాసకాలం (క్యూ1)లో శామ్‌హోసంగ్, మార్కెట్లో తన అగ్రస్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు సహకరించింది. జిఎఫ్‌హోకె గణాంకాలను అనుసరించి 2019 తొలి త్రైమాసకాలంలో మార్కెట్ పరిమాణంలో 68.9 శాతాన్ని, మార్కెట్ విలువలో 65.9 శాతం వాటాను శామ్-సంగ్ కలిగి ఉన్నది.

### 1, 2, 3 వార్డుల్లో

## మున్సిపల్ కమిషనర్ పర్యటన



శానిటేషన్ పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవిబాబు

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 3 వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు పర్యటించారు. శానిటేషన్ సమస్యలు అధికంగా ఉండటంతో సిబ్బందితో వెంటనే ఆ పనులను దగ్గరుండి చేయించారు. ఈ కార్య క్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగరాజు, టిపిఎస్ నారాయణ, ఆర్ఐ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

### కేడిపేటలో అల్లూరి వర్ధంతి వేడుకలు

గొలుగొండ : కేడిపేటలో అల్లూరి సీతారామరాజు సమాధుల వద్ద అల్లూరి సీతారామరాజు 95వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర అల్లూరి సీతారామరాజు ఉపాధ్యక్షులు వబ్బలరెడ్డి సుబ్రహ్మణ్యం, చిటికెల మురళీమోహన్ చింతల వాసుదేవమూర్తిల ఆధ్వర్యంలో అల్లూరి సమాధులకు పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

# వేట నిషేధ కాలంలో మత్స్య కార్మికులందరికీ పరిహారం ఇవ్వాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొవిరి అప్పలరాజు డిమాండ్



డాబాగార్డెన్: రాష్ట్ర ప్రభుత్వం 2019 ఏప్రిల్ 14 నుండి జూన్ 15 వరకు 61 రోజులు సముద్రంపై వేట నిషేధం విధించింది. మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లలో వేట చేసే వారికే పరిహారం వర్తించేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. 4 వేలు మాత్రమే పరిహారం ఇస్తామంటున్నది.వేట నిషేధ కాలంలో పరిహారంగా ప్రతి కుటుంబానికి రూ.12 వేలు నగదుతోపాటు ప్రతి కుటుంబానికి బియ్యం, పప్పు, వంట నూనెతో సహా నిత్యావసర సరుకులు రెండు నెలలకు సరిపడా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎ.పి. మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది.

మత్స్యకార్మికులందరికీ వర్తింపజేయాలి

చేపలవేట నిషేధం వలన రాష్ట్రంలో సుమారు 5 లక్షల మంది మత్స్యకారులు తమ జీవనోపాధిని కోల్పోతుంటే, 2017-18 సం॥రాలలో రాష్ట్రంలో పరిమితంగా కేవలం 60 వేల మందికి మాత్రమే ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ప్రభుత్వం ఇచ్చే ఈ పరిహారం కూడా నగదు బదిలీ పేరుతో రికార్డులు సరిగ్గా లేవని, ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు అక్కౌంట్లు అనుసంధానం కాలేదనే సాకుతో గత సంవత్సరం వేలాది మందికి ఆ పరిహారం కూడా అందలేదు. పైగా యజమాని కుటుంబసభ్యులు, బినామీ పేర్లతో పరిహారం వేట చేస్తున్న (కళాసీ) రైతులకు అందడం లేదు. ఈ సంవత్సరం అదే పరిస్థితి పునరావుతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. మత్స్యవృత్తి చేసే మహిళలు, ఫిషింగ్ హార్బర్‌లో బోట్లకు నీళ్ళు, ఐసు పెట్టేవాళ్ళు ట్రాలీలు లాగే వాళ్ళు, వలలు కుట్టే వాళ్ళు, చేపలు, రొయ్యల ప్రాసెసింగ్ చేసేవారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదు. విశాఖ జిల్లాలో సుమారు 40 మంది వేట నిషేధం వల్ల ప్రభావం కాబడితే గతేడాది కేవలం 15 వేల మందికి మాత్రమే పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఈ ఏడాది కూడా 19 వేల మందిని మాత్రమే గుర్తించినట్లు అధికారులు చెప్పడం అర్ధాలైన మత్స్యకారుల విస్మరించడమే అవుతుంది. మెరైన్ మత్స్య పరిశ్రమపై ఆధారపడి వేట నిషేధం వలన వృత్తి కోల్పోయిన వారందరినీ గుర్తించి వేట నిషేధం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. ఈ నేపధ్యంలో చేపల వేట, ఇతర పనులలో ఉన్న మత్స్యకారులందరికీ కూడా పరిహారం అందించాలని ఈరోజు (8వ తేదీన) విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించడం జరుగుతున్నది. జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం కూడా అందచేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చోడిపిల్లి గంగరాజు, నగర కార్యదర్శి కంబాల మహేష్, జిల్లా నాయకులు మోసా గురుమూర్తి, మత్స్యకార నాయకులు మేరుగు ప్రవీణ్, సూరాడ మహేష్, అర్జిల్లి అప్పలరాజు తదితరులు నాయకత్వం వహించారు.

## సినీ ఆకాశంలో ఆత్రేయ ధ్రువతార



విశాఖపట్నం: ఆత్రేయ గీతాలు సంగీత ప్రియులను ఆకట్టుకున్నాయి. ఆచార్య ఆత్రేయ 99వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, ఆత్రేయ స్మారక కళాపీఠం సంయుక్త ఆధ్వర్యాన ప్రేమసమాజం ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం సిరిమల్లె సొగసు పేరిట సినీ సంగీత విభావరి ఆద్యంతం సంగీత ప్రియులను పరవశం పజేసింది. శీర్షికకు తగ్గట్టుగా సిరిమల్లె సొగసు గీతాన్ని మధు, రమణి హృద్యంగా ఆలపించిన తీరు ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకుంది. మాధవరావు, సి.వి.రాజేశ్వరి పాడిన మంచు కురిసేవేళలో, చింతపల్లి సత్యనారాయణ, ఇందిరాసాహిని పాడిన నీలిమేఘమా.., ఎం.ఎస్.మాధవ్, శ్రీదేవి పాడిన ఏ రాగమో.., వి.కె.రాజు, ఎం.రమణి పాడిన అదిరింది మామ వంటి చక్కటి గీతాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఇంకా కళ్లల్లో ఉన్నదేదో.., గోరింటా పూసింది, మౌనమే నీ భాష, అడగక ఇచ్చిన, చెంగావి రంగుచీర తదితర పాటలు భరద్వాజ్, జాస్మిన్, రమేష్, ప్రభాకర్ తదితరులు ఆలపించిన గీతాలు ఆహూతులను మైమరింపజేశాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత్రి డాక్టర్ జాలాది విజయ హాజరై ఆత్రేయ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. ఆత్రేయ రచనలు అందరి హృదయాల్లో నిలిచిపోతాయన్నారు. మహాకవులు శ్రీశ్రీ ఆత్రేయ తన తండ్రి జాలాది రచనలు ఒకే బాణితో ఉంటాయన్నారు. ప్రముఖ న్యాయవాది ఎస్.ఎన్.కె.మహంతి మాట్లాడుతూ సాహితీ విలువలున్న అద్భుతమైన సినీ గీతాలు, సంభాషణలు మరింత గ్రంథ రచనలతో పండిత పామర జన హృదయాలను రంజింపజేసిన మనసు కవి ఆచార్య ఆత్రేయ చిరస్మరణీయుడని కొనియాడారు. కార్యక్రమం లో వికసం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, సన్ మూర్తి, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, ఎం.రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నిత్యజీవితంలో సైన్స్ ప్రదర్శన



కాకినాడ: బాల్యంలో వచ్చే ఆలోచనలే భవిష్యత్‌లో వారిని మేధావులుగా తీర్చిదిద్దుతాయని ఎస్.జి.శ్రీనివాస్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి(ఆప్‌కాస్ట్) ఆధ్వర్యంలో జగన్నాధపురం ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 'వేసవి వినోదం' శిక్షణా కార్యక్రమంలో విద్యార్ధులకు ఎంతో ఉపయోగకరంగా సాగుతుంది.ఈ సందర్భంగా నిత్య జీవితంలో సైన్స్ అనే అంశంపై సైంటిఫిక్ స్టూడెంట్స్ సొసైటీ నిర్వాహకులు ఎస్‌జి. శ్రీనివాసు మాట్లాడుతూ సునిసితమైన పరిశీలన, కృత్యాల వలన విశ్లేషణా జ్ఞానం,శాస్త్రీయ విజ్ఞానం కలుగుతుందన్నారు. పిల్లలకు చిన్నతనం నుండి శాస్త్రీయ జ్ఞానం కలిగించడం ద్వారా వారిని బాల మేధావులుగా,శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దవచ్చన్నారు.

అనంతరం పడాల చారిటబుల్ వ్యవస్థాపకులు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ విద్యార్ధులు విజ్ఞానం, వినోదంతోపాటు మానసికోల్లాసం, మానసిక వికాసం కల్గించేందుకు ఈ శిక్షణలు ఉపయోగపడతాయన్నారు.వేసవి సెలవులు సద్వినియోగం చేసుకొనే విధంగా పిల్లలకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణలో కాంతి, అయస్కాంతం,ఉష్ణం,సౌరశక్తి సంబంధించిన అనేక ప్రయోగాత్మక ,ప్రత్యామ్నాయ పరికరాలను ప్రదర్శించి విద్యార్ధులు స్వయంగా నేర్చుకొనేలా చూపారు.నీటిని, విద్యుత్‌ను పొదుపు చేయవలసిన ఆవశ్యకత తెలియజేసి,పొదుపు చేసే పరికరాలను ప్రదర్శించారు,ఈ ప్రదర్శనలో సుమారు 74 ప్రయోగాత్మక పరికరాలలో వాటర్‌లెవల్ ఇండికేటర్, ఆటోమెటిక్ సోలార్ స్ట్రీట్ లైట్స్, యాత్రికశక్తితో పనిచేసే టార్చిలైటు,పవర్ ఫైండర్,శబ్ధంతో వెలిగే బల్బు, మేగ్నటిక్ ఎనర్జీ బల్బు, వైర్‌లెస్ గాడ్జెట్స్,సిస్మోగ్రాఫ్, మెటల్ డిటెక్టర్, దొంగతనం గుర్తించే పరికరం, మోటారు పనిచేసే విధానం, ఎలక్ట్రో మాగ్నటిక్ పరికరాలు విద్యార్ధులు ఆపరేట్ చేసారు.సుమారు మూడు గంటల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమంలో అనేక నమూనాలను ప్రయోగాత్మకంగా, వివరణాత్మకంగా వివరిస్తూశాఀస్త్రీయ అంశాలను తెలిపారు.పాఠశాల ప్రధానోపా ధాయులు ఎంఎస్.సుబ్రహ్మణ్యం, జనవిజ్ఞాన వేదిక నగర ప్రదాన కార్యదర్శి బివివి.సత్యనారాయణ, కాజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు వివిఎస్‌వి. రమణమూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు,శ్రీనివాసు, స్వరూప విద్యార్థుల తల్లి దండ్రులు వివిధ పాఠశాలల నుంచి విచ్చేసిన విద్యార్ధినీ విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఈనెల 11న అన్నమాచార్య సంకీర్తన గాత్రకచేరి

విశాఖపట్నం: అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ స్థాపించిన అన్నమాచార్య భావనా వాహిని విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో రామ్‌నగర్ మెయిన్‌రోడ్డు దరి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ప్రత్యేకంగా ఈ నెల 11వ తేదీ శనివారం సాయంత్రం 5.30 గంటలకు అన్నమాచార్య సంకీర్తనల గాత్రకచేరి ఏర్పాటు చేయడం జరిగింది. నగరానికి చెందిన సంగీత సంస్థ సత్యరాజ్ సంగీతాలయ వ్యవస్థాపకులు కళాకారుడు వై.బాలగణేష్ సారథ్యంలో వారి శిష్య బృందంచే అన్నమాచార్య సంకీర్తన నిర్వహించబడుతుంది. దీనికిముందు సామూహికంగా శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం ఏర్పాటు చేయడమైనది. కావున పై కార్యక్రమంలో విశాఖవాసులు యావన్మంది పాల్గొని శ్రీదేవిభూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాన్ని అన్నమాచార్యుని మంగళాశాసనాన్ని పొందమని కోరుచున్నాము.

## నేడు గురుకులాల్లో ప్రవేశానికి పరీక్ష

శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి సంబంధించిన పరీక్షను ఈ నెల 9న ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 37 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారు వెబ్‌సైట్ నుంచి హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు గంట ముందే హాజరుకావాలని తెలిపారు. హాల్‌టిక్కెట్‌పై ఫొటోలు పడకపోతే రెండు పాస్‌పోర్టు ఫొటోలపై ప్రధానోపాధ్యాయులతో గాని గజిటెడ్ అధికారితో గాని సంతకం చేయించి తీసుకురావాలని పేర్కొన్నారు. పరీక్షకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా 9866559612, 8317642771 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు.

## కుక్కల దాడితో 20 గొర్రెపిల్లల మృతి



ఎస్.కోట : పట్టణంలో శివరామరాజుపేట గ్రామ రహదారిలో ఉన్న బంగారమ్మ గుడి వద్ద గూడులో ఉన్న గొర్రె పిల్లలపై కుక్కలు మంగళవారం దాడి చేసి చంపేశాయి. గొర్రెల కాపర్లు బొబ్బిలి శ్రీను, వారాది బుచ్చిబాబు, వారాది సత్తిబాబు, వారాది అప్పన్న తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం గొర్రె పిల్లలను ఒక గూడులో ఉంచి, మందను తోలుకొని వేరేప్రాంతానికి వెళ్లామన్నారు. మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో గూడులో ఉన్న పిల్లలపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి గాయపర్చి చంపేశాయన్నారు. ఈ దాడిలో 20 గొర్రె పిల్లలు చనిపోయాయన్నారు. వీటి విలువ రూ.60వేలు వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

## విజృంభిస్తున్న జ్వరాలు

పార్వతీపురం : వేసవి ఎండలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. బయటకొస్తే ఎండ, ఇంటిలో ఉంటే ఉక్కపోతతో అల్లాడుతున్న జనాలను జ్వరాలు పలకరిస్తున్నాయి. ఆసుపత్రులు జ్వరబాధితులతో కిటకిట లాడుతున్నాయి.

## తెలంగాణా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు) ప్రధానకార్యదర్శి కామ్రేడ్ కిరణ్ ఆకస్మికమృతికి శ్రద్ధాంజలి

విశాఖపట్నం: తెలంగాణా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధానకార్యదర్శి కామ్రేడ్ కిరణ్ బుధవారంన పాల్వన్సలో మరణించారు. ఆయన హఠాన్మరణానికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఇపిడిసిఎల్ డిస్కాం కమిటీ తీవ్ర సంతాపం తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తోంది. దుఃఖసాగరంలో ఉన్న వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతోంది.

ఉమ్మడిరాష్ట్ర విద్యుత్ ఉద్యమ రథ సారధులలో ఒకరైన కిరణ్ 1990 లో విద్యుత్ శాఖలో కొత్తగూడెం లో కాంట్రాక్ట్ కార్మికుడిగా చేరారు. అనతికాలంలోనే సిఐటియు నాయకులుగా ఎదిగి 2008 నుండి ఉమ్మడి రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి తదనంతరం తెలంగాణా రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎన్నుకోబడి నేటివరకూ ఆ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ వచ్చారు. ఆయన దాదాపు 6 సం.లనుండి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జాతీయనాయకులుగానేగాక సిఐటియు జాతీయకౌన్సిల్ సభ్యులుగా కూడా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. కామ్రేడ్ కిరణ్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ లో చేరిన నాటినుండి జరిగిన పోరాటాలన్నింట్లోనూ పోలీసుల లాఠీలను, తీవ్ర నిర్బంధాన్ని ఎదిరించడంలో ముందుపీఠిన నిలబడి ఉద్యమంపై చెరగని ముద్ర వేసారు. ముఖ్యంగా విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటంలో, 2006 లో 7117 మంది కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ కోసం జరిగిన పోరాటంలో, కనీసవేతనాల పెంపుదల కోసం పోరాటంలో, తెలంగాణా రాష్ట్రమేర్పడినతర్వాత అన్నియూనియన్లను ఒక త్రాటిపైకి తెచ్చి కాంట్రాక్టు కార్మికులకు డైరెక్ట్ పేమెంట్ , రెగ్యులరైజేషన్ కోసం జరిగినపోరాటాలలో కామ్రేడ్ కిరణ్ సమరశీల పాత్ర మరువలేనిది. ప్రస్తుతం ప్రభుత్వాలు ప్రభుత్వరంగాన్ని ముఖ్యంగా దేశప్రగతికి అత్యంత కీలకమైన విద్యుత్ రంగాన్నిప్రైవేటు పరంచేస్తున్న సమయంలో విద్యుత్ రంగ పరిరక్షణ కోసం, కార్మికులూ ఉద్యోగుల శ్రేయస్సుకోసం అహరహం శ్రమించే కిరణ్ లాంటి వారు లేకపోవడం ఉద్యమానికి తీరని లోటు. ఆయన ఆశయాల సాధనకై కృషి చెయ్యడమే ఆయనకిచ్చే నివాళి అని తెలియజేస్తూ అరుణాంజలి ఘటిస్తోంది.

## అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక



శ్రీకాకుళం : అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక నగరంలోని ఆ సంఘ కార్యాలయంలో జరిగింది. గౌరవ అధ్యక్షునిగా ఎం.కిరణ్‌కుమార్, అధ్యక్షునిగా బి.తేజేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా వి.విజయకుమార్, కె.కాంతా రావు, బి.శ్యాం, ఎ.భాస్కరరావు, గవరయ్య, ప్రసాదరావు, ఎస్.జగన్నాయకులు, ప్రధాన కార్యదర్శిగా బి.సత్యారావులు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్.లక్ష్మీ నారాయణ, బి.నారాయణరావు, భాగ్యలక్ష్మీ, జి.సోమేశ్వర రావు, ఎ.బాబూరావు, ఎస్.ఎ.రాము లను ఎన్నుకున్నారు. సభ్యులుగా ఎస్.రజనీ కాంత్, రమేష్‌దొరలను ఎన్నుకున్నారు.

## సగటు వేతనం మరింత పెంచేందుకు చర్యలు : డ్వామా పీడీ నాగేశ్వరరావు

గవరమ్మపేట : వేతనదారులు సగటు వేతనం మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డ్వామా పీడీ ఎ.నాగేశ్వరరావు అన్నారు. మండలంలో గవరమ్మ పేట వద్ద చేపడుతున్న ఉపాధి చెరువు పనులను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత పనికి వచ్చిన వేతనదారులు మస్తర్లను పరిశీలించారు. ఎవరు పనికి వచ్చారో అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 34 మండలాల్లో 4,36,600 మంది వేతనదారులు ఉపాధి పనులు చేస్తున్నారన్నారు. అన్ని గ్రామాల్లో చెరువు పనులు చేపడుతున్నామని తెలిపారు. రూ.100 దాటి పనిచేసిన వారికి 30 శాతం వేసవి భత్యం వారి ఖాతాల్లో జమచేస్తామన్నారు. ప్రస్తుతం కనీస వేతనం రూ.193 నుంచి రూ.205.79 పెంచామన్నారు. జిల్లాలో అత్యధికంగా బాడంగి మండలంలో రూ.216, అతి తక్కువ జామి రూ.198 కనీస వేతనం అందుతుందన్నారు. జనవరి 12 నుంచి ఇప్పటి వరకు రూ.130 కోట్లు ఉపాధి వేతన బకాయిలు చెల్లించామని, కన్వర్జెన్సీలో చేపట్టే వివిధ రకాలు పనులకు గానూ ఉన్న రూ.70 కోట్లు బకాయిలు పదిహేను రోజుల్లో చెల్లింపులు చేస్తామన్నారు. ఆయనతో పాటు అదనపు పీడీ రామచంద్రరావు, ఎస్.రవీంద్ర, ఇంద్ర రమణ, డీవీ చలం, కె.లోకేశ్, సిబ్బంది ఉన్నారు.

## పెద్ద చెరువు 'పని' పడతాం - జె.సి.వెంకటరమణారెడ్డి

విజయనగరం : పట్టణ పరిధిలో ఉన్న పెద్దచెరువును సుందర ప్రదేశంగా తీర్చిదిద్దడానికి కంకణం కట్టుకున్నామని ప్రజల సహకారంకూడా కావాలని జిల్లా సంయుక్త కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి కోరారు.

కలక్టరేట్‌లో జరిగిన పెద్దచెరువు...శుద్ధిసేవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రాబోవు తరాల ఉజ్వల భవిష్యత్‌కు నీటి నిల్వలు తప్పనిసరి అన్నారు.

వెంటనే పెద్దచెరువు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. మొదటి విడత ఈ నెల 9వ తేదీన మొదలుపెడతామని రెండో విడత ప్రభుత్వ నిధులు రాగానే చేస్తామని తెలిపారు. మూడువేల మంది సిబ్బంది 9వ తేదీన పాల్గొంటారని అన్నారు. అంర్భాగంలో మొక్కలు తీయడం, ప్లాస్టిక్, చెత్త దుంగలు, ఇతర పిచ్చిమొక్కలు ఏరివేయం జరుగుతుందని తెలిపారు. టిప్పర్లు, జె.సి.బి, ఇతర యంత్రాలు వినియోగిస్తామన్నారు.

స్వచ్ఛంధ సంస్థలు, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, 5వ బెటాలియన్‌పోలీస్,పి.టి.సి సిబ్బంది, పురపాలక సిబ్బంది పాల్గొంటారని తెలియజేశారు.

శుద్ధి సేవకు తరలిరమ్మని ఫ్లెక్సీలతో ప్రచారం చేస్తామన్నారు.

ఈ సమావేశంలో డిఆర్&ఓ వెంకటరావు, జె.సి-2 జె.సీతారామారావు వివిధ శాఖల అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

# 'రియల్' వ్యాపారంలో సిరి వెంకటేశ్వర డెవలపర్స్‌ది ప్రత్యేక స్థానం

- గత 13 సంవత్సరాలుగా స్థిరాస్థి వ్యాపారంలో పేరెన్నికగన్న సంస్థ
- కస్టమర్ల నమ్మకమే సంస్థకు ప్రతిరూపం
- సిబ్బంది సంక్షేమమే 'సిరి' ధ్యేయం
- 13వ వార్షికోత్సవ సంబరాలలో పాల్గొన్న సంస్థ అధినేత కెకె రాజు

**రోజురోజుకూ అభివృద్ధి చెందుతూ స్మార్ట్ సిటీగా రూపాంతరం చెందుతున్న విశాఖ మహానగరంలో నాడు ఒక్క అడుగుతో ఏర్పడ్డ సంస్థ గడిచిన 13 ఏళ్లలో 200 మందికి పైగా ఉద్యోగస్తులు, నాలుగు బ్రాంచీలతో 17 వెంచర్లు కలిగి, 13 వెంచర్లను దిగ్విజయంగా పూర్తి చేసుకుని నాలుగు వెంచర్లు రన్నింగ్‌లో ఉంటూ అతి కొద్ది రోజులలో మరో రెండు నూతన వెంచర్లను విజయవంతంగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ప్రముఖ 'రియల్' వ్యాపార సంస్థ సిరి వెంకటేశ్వర డెవలపర్స్ ఘనంగా విజయోత్సవాలు జరుపుకుంది.**



విశాఖ సిటీః 'రియల్' వ్యాపార రంగంలో విలువలు, నమ్మకమే పెట్టుబడిగా స్థాపించిన అనతికాలంలోనే కస్టమర్ల నమ్మకాన్ని చూరగొన్న సిరి వెంకటేశ్వర డెవలపర్స్‌ది ప్రత్యేక స్థానం సంతరించుకుంది. సంస్థ స్థాపించి 13 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ యాజమాన్యం, సిబ్బంది, కస్టమర్లుతో కలిసి ఘనంగా వార్షికోత్సవ సంబరాలు జరుపుకుంది. ఈ వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ అధినేత కెకె రాజు కేక్‌ను కట్ చేసి వార్షికోత్సవ సంబరాలను ప్రారంభించారు. అనంతరం సంస్థ నుద్దేశించి అధినేత కెకె రాజు మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో స్థిరాస్థి వ్యాపారాన్ని ప్రారంభించామని, సంస్థ ప్రారంభం నాటి నుంచి కస్టమర్ల ఆదరణతో విలువలు, నమ్మకమే పెట్టుబడిగా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని తెలియజేశారు. గత 13 సంవత్సరాలుగా 17 వెంచర్లను వేసి, వాటిలో 13 వెంచర్లు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామని నాలుగు వెంచర్లలో అమ్మకాలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. వీటితోపాటు మరో రెండు నూతన వెంచర్లు అచ్యుతాపురం 60 ఎకరాలలో, కోరాడ 15 ఎకరాలలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని కెకె రాజు తెలియజేశారు. కస్టమర్ల నమ్మకాన్ని చూరగొన్న సంస్థగా సిబ్బంది సంక్షేమం కోసం అంకిత భావంతో పని చేస యాజమాన్యం తమదని ఆయన తెలియజేశారు. ఇంతటి విజయానికి సహకరించిన మార్కెటింగ్ సిబ్బందికి , మా పై నమ్మకం వుంచి ఇన్వెస్ట్ చేసిన ఖాతాదారులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఆర్‌కె. రాజు (వాసు) మార్కెటింగ్ డైరెక్టర్ కే. రాజశేఖర్, సంస్థ జనరల్ మేనేజర్లు పి. జగదీష్, ఎం. అప్పారావు, పి. జగన్, ఎ.కె. దొర, జెజె వర్మ, జిఆర్ఎస్ స్వరూప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. మార్కెటింగ్ సిబ్బంది, అధిక సంఖ్యలో ఖాతాదారులు పాల్గొన్నారు.





### పరిశుభ్రత, ఆధ్యాత్మిక చింతనలో..

తమ సంస్థ యాజమాన్యం, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ పరిశుభ్రతకే పెద్దపీట వేస్తామని అన్నారు.

ప్రతీ వ్యక్తికి తన జీవిత ప్రయాణంలో తమ వృత్తితో పాటు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలనే భావన ప్రతీ ఒక్కరిలో ఉండాలని కోరుకున్న వ్యక్తులలో సిరి వెంకటేశ్వర డెవలపర్స్ అధినేత కెకె రాజు ఒకరు.

ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటూ లోకకల్యాణార్థం ఎన్నో యజ్ఞయాగాదులు, దేవుని కల్యాణాలు జరిపిస్తున్నారు.

### ప్రజా సేవలో..

తాను చేస్తున్న వ్యాపార రంగంలో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ తన వంతుగా సహాయ సహకారాలందిస్తున్న వ్యక్తులలో సిరి వెంకటేశ్వర డెవలపర్స్ అధినేత కెకె రాజు తన సేవలను మరింత విస్తృతపరిచేందుకు సమసమాజ స్థాపన కొరకు, రాజకీయ అరంగేట్రం చేశారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయ సాధనకోసం ఏర్పాటైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి అధినేత ఆశయాలకు అనుగుణంగా గత సంవత్సర కాలం నుండి విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎన్నో ప్రజా సంబంధిత సేవా కార్యక్రమాలు చేపట్టారు. అధినేత ఆశీస్సులతో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా బరిలో నిలిచి ప్రజల ఆశీస్సులతో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారు.

## కేంద్రంలో వచ్చేది ఆ ప్రభుత్వమే: చంద్రబాబు



కోల్‌కతా: ఈ నెల 23న వెల్లడికానున్న ఎన్నికల ఫలితాల్లో భాజపా ఓటమిని చవిచూడబోతోందని తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మే 23 తర్వాత కేంద్రంలో భాజపాయేతర ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. త ృణమూల్ కాంగ్రెస్‌కు మద్దతుగా బెంగాల్‌లో రెండు రోజుల పాటు పర్యటనకు వెళ్లిన చంద్రబాబు తొలిరోజు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెంగాల్ అభివ ృద్ధి కోసం త ృణమూల్ కాంగ్రెస్‌కు ప్రజలంతా మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని బెంగాల్ టైగర్‌తో పోల్చిన చంద్రబాబు.. భాజపాయేతర ప్రభుత్వంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారన్నారు. తామంతా ఆ పార్టీకి మద్దతుగా ఉన్నామన్నారు. ఎన్నికల్లో పారదర్శకత కోసమే తాము పోరాటం చేస్తున్నామని, 50శాతం వీవీప్యాట్ స్లిప్పులు లెక్కించాలని ఈసీని కోరుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఓటు వేశాక అందరూ వీవీప్యాట్ స్లిప్‌ని సరిచూసుకోవాలన్నారు. మనం వేసిన పార్టీకే ఓటు పడుతుందా లేదా అనేది చూసుకోవాలని సూచించారు. ఓటింగ్ సమయంలో ఎవరైనా తప్పుచేస్తే నిలదీయాలన్నారు.

## గీతం సమాచార పత్రిక ఆవిష్కరణ

సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల సమాచార త్రైమాసిక పత్రిక 'గీతమ్ న్యూస్'ను మంగళవారం గీతం అధ్యక్షులు ఎం.శ్రీ భరత్ ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలలో జరుగుతున్న సదస్సులు సమావేశాలు, అధ్యపకుల పరిశోధన వివరాలు, విద్యార్థుల విజయాలను ఈ పత్రిక ద్వారా మూడు నెలల సమాహారంగా ప్రచురించనున్నారు. తొలి సంచికలో గీతం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డా॥ ఎం.వి.వి.ఎస్ మూర్తిపై పలువురు ప్రముఖుల అభిప్రాయాలను ప్రధానంగా ప్రచురించారు. గీతం న్యూస్‌ను క్రమం తప్పక ప్రచురించాలని నూతన అంశాలను చేర్చాలని గీతం అధ్యక్షులు ఎం.శ్రీ భరత్ సూచించారు. గీతం న్యూస్ సంపాదకులు డా॥. పి సుబ్రహ్మణ్యంను ఈ సంధర్భంగా అభినందించారు. కార్యక్రమంలో గీతం సంయుక్త కార్యధర్శి ఎం. భరద్వాజ్, రిజిస్ట్రార్ ఫ్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 5నుంచి క్రికెట్‌లో
# భారత్ జైత్రయాత్ర

**ఇంగ్లండ్‌కు తరలనున్న క్రీడాభిమానులు .. అత్యంత కీలకం కానున్న భారత్ - పాక్ మ్యాచ్**




దిల్లీ: ప్రపంచ కప్ క్రికెట్ టోర్నిలో భారత జట్టు ఆడే మ్యాచుల్లో మైదానాలు నీలి సముద్రాన్ని తలపించనున్నాయి. ఎందుకంటే భారీసంఖ్యలో భారత అభిమానులతో ఇంగ్లాండ్ మైదానాలు నిండిపోనున్నాయి. ప్రపంచకప్‌లో జూన్ 5వ తేదీ నుంచి భారత్ జైత్రయాత్ర మొదలు కానుంది. దాదాపు నెలన్నరపాటు జరిగే ఈ క్రికెట్ సంబరాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు అభిమానులు, కార్పొరేట్ సంస్థలు చలో లండన్ అంటున్నాయి. ఈ సారి ఇంగ్లాండ్‌లో జరిగే క్రికెట్ మ్యాచ్‌లను వీక్షించేందుకు దాదాపు 80,000 మంది భారత అభిమానులు తరలివెళ్లనున్నట్లు సమాచారం. భారత్-ఇంగ్లాండ్ ట్రావెల్ ట్రెండ్స్, భారత్‌లోని ట్రావెల్ ఏజెన్సీలు ఇచ్చిన గణాంకాల ఆధారంగా ఈ అంచనాలు వెలువడ్డాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి తరలివచ్చే అభిమానులు వీరికి అదనం. ప్రపంచ కప్‌కు తరలివచ్చే అభిమానుల్లో భారతీయులే అత్యధికంగా ఉంటారనేది ఖాయం అని దిల్లీలోని బ్రిటన్ హైకమిషన్ కూడా పేర్కొంది.

### భారత్-పాక్ మ్యాచ్‌కు అత్యధికం..

ప్రపంచకప్‌లో అన్ని మ్యాచ్‌లు ఒక ఎత్తు అయితే.. భారత్-పాక్ మ్యాచ్ మరో ఎత్తు. ఎందుకంటే దాయాది దేశాల మధ్య పోరు కోసం ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఎదురుచూస్తున్నారు. దీంతో జూన్ 16న ఓల్డ్ ట్రాఫోర్డులో జరగనున్న భారత్-పాక్ మ్యాచ్‌కు భారీగా డిమాండ్ ఉంది. దీని తర్వాత జులై 14న జరిగే ఫైనల్స్‌ను అత్యధిక మంది వీక్షించనున్నారు. దీనికి మాత్రం వింబుల్డన్ ఫైనల్స్, సిల్వర్ స్టోన్‌లో జరిగే ఎఫ్-1గ్రాండ్ ప్రిక్స్ నుంచి పోటీ ఎదురవుతోంది. ఇక భారత్ - ఆస్ట్రేలియా, భారత్-ఇంగ్లాండ్ మ్యాచ్‌లకు కూడా భారీ డిమాండ్ ఉంది. ప్రముఖ ట్రావెల్ ఏజెన్సీ కాక్స్ అండ్ కింగ్స్ అంచనా ప్రకారం ఇంగ్లాండ్ వెళ్లేవారి సంఖ్య 35శాతం పెరగవచ్చు. ప్రపంచ కప్‌కు వెళ్లేవారిలో ఎక్కువ మంది కార్పొరేట్ రంగానికి చెందినవారున్నారని థామస్‌కుక్ సంస్థ చెబుతోంది. భారత్-పాక్ మ్యాచ్‌పై వీరు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నట్లు పేర్కొంది.

2018 సెప్టెంబర్ ముగిసే ఏడాదికి దాదాపు 5.15 లక్షల మంది భారతీయులు యూకేను సందర్శించారు. ప్రపంచ కప్ నేపథ్యంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే జనవరి నుంచి ఏప్రిల్ లోపు దాదాపు 2లక్షల విసా దరఖాస్తులు ప్రాసెస్ చేసినట్లు సంబంధింత అధికారులు వెల్లడించారు. మరోపక్క యూకేకు చెందిన వీసా - ఇమ్మిగ్రేషన్ విభాగం ఫిబ్రవరిలో భారత్‌లో దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించింది. ఏప్రిల్ చివర్లో మరో విడత ప్రచార కార్యక్రమాలను ప్రారంభించారు. ఫలితంగా ఇప్పటికే వీసాల కోసం రోజుకు 3,500దరఖాస్తులు వస్తున్నాయి.

ఇవి సాధారణంగా వచ్చే సంఖ్య కంటే చాలా ఎక్కువ. మరోపక్క జెట్ ఎయిర్‌వేస్ అంతర్జాతీయ విమనా సర్వీసుల నుంచి వైదొలగడంతో ఈ సారి టికెట్ ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. కానీ ఇది డిమాండ్‌పై ఏమాత్రం ప్రభావం చూపలేదని నిపుణులు పేర్కొంటున్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com